## 36- స్వప్నం దాని ఘనత మరియు దాని గురించి అబద్ధమాడేవారికి హెచ్చరిక

عن ابي هريرة ﷺ قال: سمعت رسول الله ﷺ يقول: **لم يبق من النبوّة إلاّ المبشِّرات، قالوا وما المبشّرات؟ قال: الرؤيا الصالحة.**

ప్రవక్త ﷺ చెప్పగా నేను విన్నానంటూ అబూహురైర రజియల్లాహు అన్హు ఉల్లేఖిస్తున్నారుః "**దైవదౌత్యంలో మిగిలినది 'ముబష్షిరాత్' మాత్రమే**". ముబష్షిరాత్ అంటేమిటి? అని అడిగారు అనుచరులు. "**మంచి స్వప్నం**" అని జవాబిచ్చారు ప్రవక్త ﷺ. (బుఖారి).

عن أبي قتادة ﷺ قال: سمعت رسول الله ﷺ يقول: **الرؤيا من الله والحلم من الشيطان، فإذا رأى أحدكم شيئا يكرهه فلينفُثْ عن يساره ثلاث مرات وليتعوّذ بالله من شرها، فإنها لن تضرّه.**

"**మంచి స్వప్నం అల్లాహ్ తరఫున, చెడు స్వప్నం షైతాన్ తరఫున వస్తాయి. మీలో ఎవరయినా అసహ్యమైన కలగన్నచో ఎడమ వైపు మూడు సార్లు ఉమ్మి వేయాలి. దాని కీడు నుండి అల్లాహ్ శరణు కోరాలి. అది తనకు హాని కలిగించదు**" అని ప్రవక్త ﷺ చెప్పగా నేను విన్నాను అని అబూ ఖతాద రజియల్లాహు అన్హు ఉల్లేఖిస్తున్నారు. (బుఖారి, ముస్లిం).

عن ابن عباس ﵄ عن النبي ﷺ قال: **من تحلّم بحلم لم يره كُلِّف أن يعقد بين شعيرتين ولن يفعل.**

ప్రవక్త ﷺ ఇలా ఉపదేశించారని, అబూ హురైర రజియల్లాహు అన్హు ఉల్లేఖించారుః "**స్వప్నం చూడనిదే ఇలా ఇలా కలగన్నానని అబద్ధం చేప్పేవారు రెండు గోదుమ గింజలకు ముడి వేయాలని శిక్షించబడుతారు. వారు ఎన్నటికీ అలా చేయలేరు**". (బుఖారి).

**విశేషాలుః**

1- మంచి స్వప్నాల విషయం చాలా గొప్పది. 'ముబష్షిరాత్' దైవ దౌత్యంలో ఒక భాగం.

2- మంచి స్వప్నం అల్లాహ్ తరఫున, చెడు స్వప్నం షైతాన్ తరఫున వస్తాయి.

3- స్వప్నాలను గురించి అపద్దాలు చెప్పేవారికి కఠిన శిక్ష పడును.